క్లుప్తంగా

అప్పన్న అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం


దాత నరసింగరావుకు బాండ్ అందిస్తున్న ఈవో త్రినాథరావు

సింహాచలం: అప్పన్న అన్నప్రసాద పథకానికి విజయనగరం జిల్లా భోగాపురం మండలం, ముడసాలపేట గ్రామానికి చెందిన చెల్లిబోయిన నరసింగరావు మంగళవారం రూ.లక్ష విరాళాన్ని నగదు రూపంలో అందించారు. దేవస్థానం తరఫున దాతకు బాండ్‌ను ఈవో వి.త్రినాథరావు అందించారు. అధికారులు స్వామివారి దర్శనం కల్పించి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ త్రిమూర్తులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి విశేష పూజలు


వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

సింహాచలం: అడవివరంలోని విజినిగిరి పాలెంలో ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్వామికి విశేషంగా పూజలు జరిగాయి. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామికి అభిషేకాలు జరిపారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ ఈ పూజలు నిర్వహించారు.

గణేష్ మండపంలో సుందరకాండ పారాయణం


సుందరకాండ పారాయణం చేస్తున్న మహిళలు

సింహాచలం: 98వ వార్డు పరిధి సింహపురికాలనీలో జరుగుతున్న వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం సామూహిక సుందరకాండ పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు తరలివచ్చి గణపతి సన్నిధిలో సుందరకాండను పారాయణం చేశారు. అనంతరం స్వామికి విశేష హారతులిచ్చారు. సింహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, సింహపురి యూత్ ఏర్పాట్లు పర్యవేక్షించింది. వినాయకచవితి మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గణపతికి గరికపూజ నిర్వహించనున్నారు.

మద్యం సేవించి స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్‌పై కేసు

పరవాడ: మద్యం సేవించి స్కూల్ బస్సు నడుపుతున్న ఓ డ్రైవర్‌పై పరవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. స్టీల్ ప్లాంట్ సమీపంలో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సును మద్యం సేవించిన డ్రైవర్ నడుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు సంబంధిత పాఠశాల బస్సును మంగళవారం తనిఖీ చేసి డ్రైవర్ మాసవరపు రాజుమద్యం మత్తులో బస్సును నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని బస్సును సీజ్ చేసినట్లు సీఐ ఆర్.మల్లికార్జునరావు తెలిపారు. మద్యం అలవాటు ఉన్న వ్యక్తులను పాఠశాల బస్సుల డ్రైవర్లుగా నియమిస్తే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్ల పూర్వాపరాలను పరిగణలోకి తీసుకుని నియమించుకోవాలని సూచించారు. పాఠశాలలకు చెందిన పిల్లలను తరలించే ఆటోలు, బస్సు డ్రైవర్లు ఆ సమయంలో మద్యం సేవించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

విఘ్నాధిపతికి పూజలు


లంకెలపాలెంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మంగళవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ప్రసాదం అందించింది. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఇప్పికొండ మహాలక్ష్మినాయుడు, నాయకులు సుందరపు అప్పారావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్, గెంజి సురేష్ పాల్గొన్నారు.

వందే భారత్‌కు దువ్వాడలో హాల్ట్ ఇవ్వాలి

అగనంపూడి: దువ్వాడ రైల్వేస్టేషన్‌లో వందే భారత్‌కు హాల్ట్ ఇవ్వాలని కోరుతూ తూర్పు కోస్తా రైల్వే చీఫ్ ప్లానింగ్ అండ్ ట్రాన్స్‌పోర్టు మేనేజర్ దిబ్బంజన్ రాయ్‌కు రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు కంచుమూర్తి ఈశ్వర్ వినతిపత్రం అందజేశారు. దువ్వాడ మీదుగా ప్రయాణం చేసే రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని ఆయన కోరారు. దువ్వాడ యూజర్ల సంఘం ప్రతినిధి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మహానేతా.. మనసా స్మరామి

ఊరూవాడా వైఎస్సార్‌కు ఘన నివాళులు • సేవా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు


పెందుర్తి కూడలిలో నివాళులర్పిస్తున్న శరగడం చినఅప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నేతలు


వేపగుంట అప్పలనర్సయ్యకాలనీలో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న యతిరాజుల నాగేశ్వరరావు


వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, తదితరులు


నరవలో.. గంధ్రెడ్డి మహాలక్ష్మినాయుడు, చొప్పా నాగరాజు, దాడి నూకరాజు, నాయకులు


97వ వార్డు సుజాతనగర్‌లో నివాళులర్పిస్తున్న అధ్యక్షుడు మెంటి మహేష్, నాయకులు


94వ వార్డు వేపగుంట కూడలిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న తామర్ల నర్సింగ్, నాయకులు

పరవాడ: పేదల గుండె చప్పుడు ఎరిగిన మహానేత, దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మరణించినా.. జనం గుండెల్లో చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పరవాడ సంతబయలులో వైఎస్సార్ 16వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా ప్రజలకు దగ్గరవడమే కాకుండా జనరంజక పాలనతో జనంలో వైఎస్సార్ గుర్తుండిపోయారన్నారు. ఆయన మరణించి 16 ఏళ్లు గడుస్తున్నా.. ఇంకా ఆయన మధ్య ఉన్నట్లే ఉందన్నారు.

హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించారని తెలియగానే రాష్ట్రంలో వందలాది గుండెలు ఆగిపోయాయన్నారు. వారి కుటుంబాలను పరామర్శించేందుకు సిద్ధమైన మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో ప్రజలందరికీ తెలుసన్నారు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలా ఓదార్పు యాత్ర చేసి, తన తండ్రి ఆశయాలను నెరవేర్చాలన్న సంకల్పంతో ముందుకు సాగారని పేర్కొన్నారు. పాదయాత్రలో ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలుచేస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్ నిరూపించుకొన్నారని కొనియాడారు.

కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బి.అప్పలరాజు, జిల్లా స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు బొడ్డేపల్లి హేమంత్‌కుమార్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు చరణ్‌రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, యువజన విభాగం అధ్యక్షుడు బందారు శ్రావణ్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు దలాయి నదియా, పార్టీ సర్పంచ్‌లు బొండా కనకారావు, కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, మాజీ ఆర్‌ఈసీఎస్ చైర్మన్ చల్లా కనకారావు, పైల అప్పలనాయుడు, పైల సత్యనారాయణ, బొద్దపు చిన్నారావు, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

పెందుర్తి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు మంగళవారం ఘన నివాళులర్పించారు. మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు, ఆయన పాలనను స్మరించుకున్నారు. వాడవాడలా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

- పెందుర్తి కూడలి వద్ద ఉన్న మహానేత విగ్రహానికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ శరగడం చినఅప్పలనాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శరగడం మాట్లాడుతూ వైఎస్సార్ పాలన ఓ సువర్ణయుగమన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని కొనియాడారు. మహానేత మరణానంతరం రాష్ట్రం రెండు ముక్కలుగా విడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ సమర్థ నాయకుడు లేకపోతే రాష్ట్రం పరిస్థితి ఎలా ఉంటుందో అప్పుడు ప్రత్యక్షంగా చూశామన్నారు. ఆ తరువాత వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్ మరో అడుగు ముందుకేసి ప్రజలకు గత ఐదేళ్లు దేశానికే ఆదర్శంగా నిలిచే సంక్షేమ పాలన అందించారని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు గత ఎన్నికల్లో ఓటమి చెందామన్నారు. అయినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆదేశాల మేరకు నిరంతరం ప్రజల గొంతుకై నిలుస్తామన్నారు. పార్టీ నేతలు గొరపల్లి సాంబ, గొరపల్లి శ్రీను, అప్పారావు, అవగడ్డ స్వామినాయుడు, మాకిరెడ్డి అప్పలనాయుడు, శరగడం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.
- వేపగుంట నాలుగు రోడ్ల కూడలి వద్ద పార్టీ 94వ వార్డు అధ్యక్షుడు తామర్ల నర్సింగ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బల్ల రాంబాబు, పీతల విష్ణుమూర్తి, అయిత ఎర్రయ్య, రాపర్తి మాధవరావు, చందుయాదవ్, యతిరాజుల నాగేశ్వరరావు, ఆకుల గుణాకర్ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.గోవిందపట్నాయక్, షణ్ముఖ్, పిల్లా సురేష్, పిల్లా శ్రీను, శెట్టి సోమశేఖర్, నరవ బుజ్జి, ఆబోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.
- 88వ వార్డులోని నరవ, కోట నరవ, వెదుళ్ల నరవ, దువ్వాడ సెక్టార్-1లో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ వార్డు ఇన్‌చార్జి గంధ్రెడ్డి మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు సర్వసిద్ధి బోరయ్య, చట్టి తాతారావు, శేఖరమంత్రి శ్రీను, బొప్పా అప్పలనాయుడు, మాటూరు అప్పారావు, పల్ల చిన్న, వీటీఆర్, సర్వసిద్ధి శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- 97వ వార్డు సుజాతనగర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వార్డు అధ్యక్షుడు మెంటి మహేష్ ఘన నివాళులర్పించారు. నాయకులు డీఎస్ మూర్తి, సన్ని, రాంబాబు, దయానంద్, రమణమూర్తి, స్వామినాయుడు, ఈశ్వరరావు, ప్రసాద్, విజయలక్ష్మి, రజని, సంధ్య, రామకృష్ణ పాల్గొన్నారు.
- పెందుర్తి నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి 96వ వార్డు అధ్యక్షుడు దాడి ఉమామహేశ్వరరావు పూలమాల వేసి అంజలి ఘటించారు. నాయకులు దొగ్గ గౌతమ్, శరగడం వేణు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- నాయుడుతోట అప్పలనర్సయ్యకాలనీ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి యతిరాజుల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్బవరం: మండలంలో దివంగత మహానేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వాడవాడలా మంగళవారం ఘనంగా నిర్వహించారు. సబ్బవరం మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పాలన రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని కొనియాడారు. ఆయనతో పాటు నివాళులర్పించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు గండి రవికుమార్, బోకం రామునాయుడు, మండల కన్వీనర్ కర్రిబాబు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొటాన రాము, పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సురేష్‌రాజ్, సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బి.హేమంత్, పార్టీ సీనియర్ నాయకులు వనం అచ్చెన్నాయుడు, వద్దాది అప్పలరాజు, బండారు శ్రీను, బలిరెడ్డి కనకరాజు, బి.మహాలక్ష్మినాయుడు, సబ్బవరపు సత్యనారాయణ, ఐడి బాబు, యడ్ల నాయుడు, యర్రంశెట్టి రాము, కొటాన రమణ, మళ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

- మండలంలోని అసకపల్లిలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- వెదుళ్లనరవలో వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు శేఖరమంత్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న భక్తులకు పులిహోర పంపిణీ

సింహాచలం: దివంగత మహానేత వైఎస్సార్ వర్ధంతిని 98వ వార్డు పరిధి అడవివరంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, అప్పన్న భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మాజీ అధ్యక్షుడు పీతల అప్పలరాజు, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు కర్రి సత్తిబాబు, లంక సత్తిబాబు, గుర్ల గురునాథరెడ్డి, ఆదిరెడ్డి, చిరంజీవిరావు, పీతల విష్ణుమూర్తి, టి.రాము, దమ్ము ఎర్రాజీరావు, ఎస్.చిన్నారావు, రాంభుక్త ప్రసాద్, మజ్జి ధర్మా, మజ్జి అప్పలరమణ, బోర ప్రసాద్‌రెడ్డి, బోర మోహనరెడ్డి, ఎన్.అప్పారావు, పాలూరి సూరిబాబు, శిడగం తాతబాబు, రీసు రాము, అక్కిరెడ్డి శేషు, కొల్లు శ్రీను, ప్రసాద్, బర్ల వరహానరసింహం తదితరులు పాల్గొన్నారు.

- దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతిని 93వ వార్డు పరిధి ప్రహ్లాదపురంలో వైఎస్సార్ చిత్రపటానికి వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు దాసరి సత్తిబాబు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ పాలనను గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి అన్నపూర్ణ, బి.ఎస్.బాబు, చంద్రరావు, వార్డు సోషల్ మీడియా కన్వీనర్ హరిప్రసాద్, ద్రోణంరాజు కిరణ్, గోవింద్‌పట్నాయక్, కనకరాజు, వెంకటేష్, పూడిరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సబ్బవరం మూడురోడ్ల కూడలిలో నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, తదితరులు


అసకపల్లి జంక్షన్‌లో.. కాపుశెట్టి శేషుబాబు


వెదుళ్లనరవలో.. శేఖరమంత్రి శ్రీనివాస్


అడవివరంలో పులిహోర అందిస్తున్న వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు


93వ వార్డులో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత దాసరి సత్తిబాబు


పెందుర్తి కూడలి వద్ద నివాళులర్పిస్తున్న దాడి ఉమామహేశ్వరరావు, నాయకులు

ఘనంగా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవం


శంకర్‌రావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, వైద్యులు

సింహాచలం: 93వ వార్డు పరిధి నాయుడుతోటలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపక దినోత్సవాన్ని, శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకర్‌రావు 94వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న శంకర్‌రావు విగ్రహానికి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ దీర్ఘకాల భాగస్వాముల సమావేశం నిర్వహించారు. కంటి రోగుల్లో అంధత్వాన్ని తొలగించి కొత్త వెలుగులను ప్రసాదిస్తున్న ఫౌండేషన్ సేవల్ని భాగస్వాములు కొనియాడారు. భవిష్యత్తులో ఆస్పత్రి సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. మద్దతుదారులను, హాజరైన ప్రముఖులను మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, ట్రస్టీ ఎ.విజయ్‌కుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్‌లు ఘనంగా సత్కరించారు. ఆస్పత్రిని కొత్త మైలురాళ్ల వైపు నడిపించడంలో కీలకపాత్ర పోషించిన ముఖ్య మద్దతుదారులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో భాగంగా గ్లకోమా, రెటీనా, ఆర్బిట్, పీడియాట్రిక్స్ విభాగాధిపతులు క్లినికల్ విజయాలు, కంటి సంరక్షణలో కొనసాగుతున్న ప్రత్యేక పురోగతులను వివరించారు. దీర్ఘకాలంగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను సత్కరించారు. ఆస్పత్రి వైద్యులు, డిప్యూటీ జనరల్ మేనేజర్‌లు వి.రమేష్‌కుమార్, డి.బంగార్రాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



• వరినాట్లు కళకళ

పెందుర్తి మండల పరిధిలో గత నెల వరకు వరి నారు మడులు ఎండిపోయే పరిస్థితి. దమ్ములు పట్టి, నాట్లు వేయగలమా.. లేదా.. అని అన్నదాతల్లో ఆందోళన ఉండేది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, జలాశయాల్లో నీరు చేరి, నిండుకుండల్ని తలపిస్తున్నాయి. దీంతో అన్నదాతలు పొలాల్ని దమ్ములు పట్టి, నాట్లు వేశారు. ఇప్పుడు చేరిన వర్షపు నీటికి వరి నాట్లు పచ్చగా కళకళలాడుతూ రైతుల మోమున ఆనందాల్ని నింపుతున్నాయి.

- పెందుర్తి

ఇద్దరు చైన్ స్నాచర్ల అరెస్ట్


ఎస్‌ఐ సూరిబాబు

పెందుర్తి: ఓ యువకుడి మెడలో బంగారు గొలుసు ఎత్తుకుపోయిన ఇద్దరు చైన్ స్నాచర్లను పెందుర్తి క్రైం విభాగం పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్‌ఐ డి.సూరిబాబు మీడియాకు వెల్లడించిన వివరాలు.. స్థానిక రైతు బజార్‌లో పనిచేస్తున్న జొమ్మల నాగరాజు గత నెల 22న తన బైక్‌పై రైతు బజార్ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న ఓ ఫొటో స్టూడియో వద్ద నాగరాజును ఆరిలోవ లక్ష్మీనగర్‌కు చెందిన కోవిలకొండ సుధాకర్ అలియాస్ సాయిరాక్స్, పెందుర్తి జంగాలకాలనీకి చెందిన చల్లపల్లి తరుణ్ అడ్డుకున్నారు. ఏదో సమాచారం పేరిట మాటల్లో పెట్టి అకస్మాత్తుగా నాగరాజు మెడలో ఉన్న 1.5 తులాల బంగారు గొలుసును తెంచుకుపోయారు. దీనిపై బాధితుని పెందుర్తి పోలీసులను ఆశ్రయించాడు. నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత సాయంతో పోలీసులు మంగళవారం నిందితుల్ని పట్టుకున్నారు. వారి నుంచి రూ.2 లక్షల విలువైన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు. కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బంది జి.నాగరాజు, వి.పేరయ్యనాయుడు, టి.శివప్రసాద్, బి.దేముడు నాయుడు, ఎల్.కె.తాతారావును ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

గుంతల రోడ్లు.. ప్రయాణికుల అగచాట్లు


అధ్వానంగా లంకెలపాలెం-పెదముషిడివాడ రహదారి


పరవాడ సబ్‌స్టేషన్ వద్ద రోడ్డు దుస్థితి

పరవాడ: మండలంలోని గ్రామీణ రహదారుల పరిస్థితి దారుణంగా ఉంది. మరమ్మతులకు గురైన రోడ్లను కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గ్రామీణ ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. గడచిన సంక్రాంతి నాటికి గోతుల్లేని రోడ్లంటూ ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వం.. తూతూ మంత్రంగా కొన్ని చోట్ల గోతుల్ని పూడ్చి మమ అనిపించింది. అదంతా మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. గోతుల్ని పూడ్చిన వెంటనే కురిసిన వర్షాలతోపాటు, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు చాలా వరకు రోడ్లు యథావిధిగా మారాయి. భారీ గోతులతో గతంలో కంటే దారుణంగా రోడ్లు తయారయ్యాయి. ఎక్కడికక్కడ గోతులతో నిండిన రోడ్లు ఏమాత్రం వర్షం కురిసినా ఆ గోతుల్లో నీరు చేరి రాత్రి వేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

- లంకెలపాలెం-పెదముషిడివాడ రోడ్డు మరింత అధ్వానంగా తయారైంది. రహదారిలో మంత్రిపాలెం కూడలి వద్ద రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతలు ప్రయాణికుల పాలిట శాపాలుగా మారాయి. ఈ గుంతల్లో పడి ఆటోలు, ద్విచక్ర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు.
- పరవాడ సబ్‌స్టేషన్, సినిమాహాలు, మండల కాంప్లెక్స్, ఎన్టీపీసీ, ఊటగెడ్డ కూడళ్ల వద్ద పడిన భారీ గుంతలు ప్రయాణికులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ఈ రహదారులపై తరచూ భారీ వాహనాల రాకపోకలు సాగించడం వల్ల రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి.
- మెట్టపాలెం-పాతరాజన్నపాలెం రోడ్డులో ప్రయాణించేందుకు సమీప గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటి వేళ ఈ రోడ్డుపై ప్రయాణమంటే గుండెల్లో గుబులు రేగుతోందని భయపడుతున్నారు. గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

హోమాలు.. దీపారాధనలు

పెదగంట్యాడ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథునికి విశేష పూజలు చేస్తున్నారు. జీవీఎంసీ 76వ వార్డు నడుపూరులో సీజీ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా గణపతి మండపం వద్ద మంగళవారం దీపారాధన చేశారు. శివలింగం.. ఓం, వినాయకుడు, స్వస్తిక్ రూపాల్లో దీపాలు వెలిగించారు. పెద్ద సంఖ్యలో మహిళలు దీపాలంకరణలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాదాల వితరణ చేశారు.

- నడుపూరు సంకటమోచన గణపతి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మంత్రి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్వామి దుర్గా గణపతి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం గణపతి హోమం ఆలయ అర్చకుల పర్యవేక్షణలో నిర్వహించారు.

లోకోషెడ్‌ను సందర్శించిన విస్తం విద్యార్థులు



మర్రిపాలెం లోకోషెడ్ వద్ద విస్తం కళాశాల విద్యార్థులు

పెందుర్తి: ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా పినగాడిలోని విస్తం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విద్యార్థులు మర్రిపాలెంలోని రైల్వే లోకోషెడ్‌ను మంగళవారం సందర్శించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జోషువా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చీఫ్ లోకో ఇన్‌స్ట్రక్టర్‌లు మూర్తి, రమేష్‌లు డీజిల్ ఇంజన్ల పనితనం గురించి వివరించారు. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. మెకానికల్ విద్యార్థులు థియరీ కంటే ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై ఎక్కువగా దృష్టి సారించేందుకు ఇలాంటి ఫీల్డ్ విజిట్లు ఉపయోగపడతాయన్నారు. లోకో టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ శశిధర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.